

ఎగరాలి గులాబీ జెండా : దండేపల్లి మండలం కాసిపేటలో మాట్లాడుతున్న మంచిర్యాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు



పదండి ముందుకు.. : చెన్నూర్‌లో ఇంటింట ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్



ఆడబిడ్డల ఆదరణ : రెబ్బెన మండలం కొత్త పులికుంటకు వచ్చిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని కలిసి జై కొడుతున్న గ్రామస్తులు

# 'జన 'హోరు.. ప్రచార జోరు

## దూకుడు పెంచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు

- విస్తృతంగా పర్యటిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..
- రోడ్‌షోలకు విశేష స్పందన.. తరలివస్తున్న ప్రజలు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీగా చేరికలు

**పల్లెల్లో బీఆర్‌ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది.** అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి, బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు. ప్రతిపక్షాల తీరును ఎండగడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, మరోసారి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బొట్టుపెట్టి, మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. సోమవారం చెన్నూర్‌లో విప్ బాల్క సుమన్, కన్నెపల్లి మండలం కొత్తపల్లిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, దండేపల్లి మండలం కాసిపేట, పెద్దపేటలో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, రెబ్బెన మండలం కొత్తపులికుంట, కొత్తగూడ, కెరమెరిలో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, కౌటాలలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచారం చేశారు. ఇక ఆయా చోట్ల బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



గులాబీ బలగం : కాసిపేట మండలం సోమగూడెం ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, లింగయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



యువగళం : కోటపల్లి మండలం జనగామలో ఎంపీటీసీ మారిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్న యువకులు



యువ బలం : చెన్నూర్ : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులకు పార్టీ కండా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్



ఐక్యతా రాగం : కెరమెరిలో కోవలక్ష్మికి కలిసికట్టుగా జై కొడుతున్న కార్యకర్తలు, ప్రజలు



గులాబీల జెండలే రామక్క : రెబ్బెన మండలం కొత్తగూడలో కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తున్న ఆసిఫాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



గెలుపు నాదం : కెరమెరిలో నిర్వహించిన రోడ్‌షోలో కాలికోం ఊదుతూ.. డోలు వాయిస్తున్న కళాకారులు.. తరలివచ్చిన ప్రజలు



కారును గెలిపిద్దాం : రెబ్బెన మండలం గోలేటిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ సుమలత